క్లుప్తంగా

బాలమ్మ సేవలు చిరస్మరణీయం



బాలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ములుగు(గజ్వేల్): దివంగత సర్పంచ్ చింత కింది బాలమ్మ గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి అన్నారు. బాలమ్మ 14వ వర్ధంతి సందర్భంగా ములుగులో ఆదివారం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య అంజన్‌గౌడ్, జెడ్పీటీసీ జయమ్మ అర్జున్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సలీం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు లింగారెడ్డి, హరిబాబు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాష ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగుల సంక్షేమం

తొగుట(దుబ్బాక): బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాన్గల్‌లో శనివారం రాత్రి ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైపే ప్రజలు



తీర్మానపత్రాన్ని చూపుతున్న గౌడ సంఘం సభ్యులు

చిన్నకోడూరు(సిద్దిపేట): అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న బీఆర్ఎస్ వైపే అన్నివర్గాల ప్రజలు ఉన్నారని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. ఆదివారం చిన్నకోడూరులో గౌడ సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ఎంతో ప్రగతి సాధించిందన్నారు. సిద్దిపేట అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపీటీసీ సభ్యులు శారద రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరు

దుబ్బాక: అమలు కానీ హామీలతో ఉపఎన్నికలో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు అసత్యపు ప్రచారాలను దేవుడు కూడా సహించడని రేకులకుంట మల్లన్న స్వామి దేవాలయ చైర్మన్ రొట్టె రమేష్ మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడేళ్ల కాలంలో ఆలయానికి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, వంశీకృష్ణగౌడ్, ఆస స్వామి, రామస్వామి, బాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, పండు, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

గజ్వేల్: ఎస్సీ వర్గీకరణ కోసం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య కోరారు. ఆదివారం ప్రజ్ఞాపూర్‌లోని హరిత హోటల్ వద్ద పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగభూషణం, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులు సల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముంగ్రాతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్

హుస్నాబాద్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట ఆదివారం గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ జెండాను డిపో మేనేజర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు అధిక ఆదాయం సమకూర్చుకోవాలని కోరుతూ గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

గులాబీ జోష్..

హుస్నాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు జనం భారీగా తరలి వచ్చారు. గిరిజనులు సంప్రదాయ వేషధారణతో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్ వారితో కలిసి నృత్యం చేసి అలరించారు. అలాగే గొల్ల, కురుమల పోతరాజు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ర్యాలీగా తరలివచ్చారు. సభలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతున్నంత సేపు ప్రజలు, కార్యకర్తలు జేజేలు పలికారు.

– అక్కన్నపేట(హుస్నాబాద్)



ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు



నెత్తిన బోనాలతో మహిళలు



గిరిజన మహిళల నృత్యం



పోతరాజుల విన్యాసాలు

రోడ్డు వేస్తేనే ఓట్లు వేస్తాం



ర్యాలీ నిర్వహిస్తున్న గండికుంట గ్రామస్తులు

చేర్యాల(సిద్దిపేట): మా పల్లె వరకు రోడ్డు వేస్తేనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేస్తామని మండలంలోని నాగపురి గ్రామ శివారుపల్లె గండికుంట వాసులు పేర్కొన్నారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం గ్రామానికి వచ్చే దారిలోని చౌరస్తా వద్ద ఫ్లెక్సీ కూడా ఏర్పాటుచేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. గతంలో వచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట ఇవ్వడమే తప్ప చేసిందేమి లేదన్నారు. ఈసారి రోడ్డు వేస్తామని రాత పూర్వకంగా హామీ ఇస్తేనే ఓట్లు వేస్తామని చెప్పారు.

బీఆర్ఎస్‌దే అధికారం



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రతాప్‌రెడ్డి

మర్కూక్(గజ్వేల్): సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని.. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రవల్లి గ్రామ యువకులు సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేసి ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, నరేష్‌రెడ్డి, చిన్నారెడ్డి, రాంమోహన్‌రెడ్డి, కుంట సత్యం, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేశ పరిరక్షణకు కృషి

దౌల్తాబాద్(దుబ్బాక): దేశ పరిరక్షణ కోసం ఎంతో మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హిందు ధర్మం కోసం పురాతన దేవాలయాలను గుర్తించి నూతనంగా నిర్మిస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్‌దే అధికారం

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని ఆపార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బేగంపేటలో ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లావ్యాప్తంగా ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సుందరంగా అలంకరించిన మండపాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గజ్వేల్: అమ్మవారికి 108 చీరలతో అలంకరణ



మద్దూరు(హుస్నాబాద్): లద్నూరులో..



సిద్దిపేట పట్టణంలో భక్తుల పూజలు

క్రమశిక్షణతో మెలగాలి

గజ్వేల్‌రూరల్: కాడెట్లు క్రమశిక్షణతో మెలిగినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలరని సంగారెడ్డి ఎన్‌సీసీ బెటాలియన్ సంయుక్త శిక్షణా శిబిరం కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో జరుగుతున్న ఎస్ఎస్‌బీసీలో భాగంగా ఆదివారం కాడెట్లకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలతో పాటు యోగా, కవాతు, ఆయుధ శిక్షణ, మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, సిములేటర్ ఫైరింగ్, గెస్ట్ లెక్చర్స్, క్రీడా, సాంస్కృతిక పోటీలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 550 మంది కాడెట్లతో పాటు 6 పీఐ స్టాఫ్, ఎన్‌సీసీ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



అంజిరెడ్డితో ఎర్రవల్లి బీఆర్ఎస్ శ్రేణులు

ములుగు(గజ్వేల్): గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. మర్కూక్ మండలం ఎర్రవల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ములుగులోని తన నివాసంలో అంజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రవళికది ప్రభుత్వ హత్యే

ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలపరిధిలోని కాసులాబాద్, మల్లుపల్లిలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవళిక కేసును పక్కదారి పట్టించడానికి పోలీస్ యంత్రాంగం కుటిలయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వ చర్యల వల్లే రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. దళిత బంధు, బీసీ బంధు పేరుతో బీఆర్ఎస్ కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా వ్యవహరిస్తున్న అధికార పాలకవర్గాన్ని నిలదీసే సమయం ఆసన్నమైందన్నారు. దుబ్బాకను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి మరోసారి తనకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల రోశయ్య, మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు, నాయకులు మైసయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పిలిచి మాట్లాడాలి

లేని పక్షంలో మూకుమ్మడి రాజీనామాలు



మాట్లాడుతున్న అసమ్మతి నాయకులు

కొండపాక(గజ్వేల్): బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మరోమారు అసమ్మతి రాగం వినిపించారు. సీఎం కేసీఆర్ నుంచి వారం రోజుల్లో పిలుపు రాకపోతే మూకుమ్మడిగా అన్ని గ్రామాల పార్టీ అధ్యక్ష, నామినేటెడ్ పదవులు, పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేస్తామని అల్టీమేటం జారీ చేశారు. మండల పరిధిలోని దుద్దెడలోని ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో ఆదివారం సమావేశమయ్యారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కొందరు గ్రామ పార్టీ అధ్యక్షులకు సమాచారం లేకుండా పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. పలుమార్లు మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయం నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్నప్పటికీ గుర్తింపు దక్కకపోవడం బాధాకరమన్నారు. కొండపాక మండలంపై మంత్రి హరీశ్‌రావు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ, మండల అధ్యక్షుడు రాము, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులకు కన్నీటి వీడ్కోలు



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్‌లో మృతిచెందిన పారిశుద్ధ్య కార్మికుల అంత్యక్రియలు ఆదివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. ఇద్దరు మహిళా కార్మికుల అంత్యక్రియలను వైకుంఠధామంలో పూర్తి చేయగా, బాబు అంత్యక్రియలను తమ సొంత భూమిలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. పార్టీ పరంగా ప్రతి కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. పిల్లల చదువు కోసం కృషి చేస్తామన్నారు. అలాగే గౌడ సంఘం ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున అందించారు.

వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి రాజ్‌కుమార్

సిద్దిపేటజోన్: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కర్ణాటక బీజేపీ మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి రాజ్‌కుమార్ పాటిల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సిద్దిపేట నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ అధికారం రావడమే లక్ష్యంగా కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు విద్యాసాగర్, వంగ రాంచంద్రారెడ్డి, మల్లేశం, నరేష్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్, మార్కండేయులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై హర్షం

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలకు మేనిఫెస్టో అనుకూలంగా ఉందని పేర్కొన్నారు.



దుబ్బాకలో సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట: అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు సంబరాలు



చేర్యాల పట్టణ కేంద్రంలో బాణాసంచా కాలుస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ **బీజేపీలో చేరికలు**

కోహెడ(హుస్నాబాద్): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్‌కు చెందిన యువకులు అఖిల్‌రెడ్డి, అమర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి బీజేపీలో చేశారు. కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయం వద్ద ఎంపీ సంజయ్ యువకులను పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో వెంకటేశం, మ్యాకల రజనీకాంత్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌లోకి గుండారం యువకులు**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గుండారం గ్రామానికి చెందిన పలువురు యువకులు బెజ్జంకిలో మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారిని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ **ఇన్‌చార్జిల నియామకం**

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట– భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట, తాళ్లపల్లి, నగరం గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీలో వంద మంది ఓటర్లకు ఒకరు చొప్పున ఇన్‌చార్జిలను నియమించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **అమ్మవారికి ముడుపు**

జగదేవ్‌పూర్(గజ్వేల్): గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ మూడోసారి విజయం సాధించాలని కోరుతూ ఆదివారం మండలంలోని మదన దుర్గమ్మ ఆలయంలో పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి అమ్మవారికి ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ **కోడ్‌కు ముందే దళితబంధు ఇవ్వాల్సింది**

రాయపోలు(దుబ్బాక): దళిత జర్నలిస్టులపై చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల కోడ్‌కు ముందే దళిత బంధు పథకాన్ని ఇవాల్సిందని బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంకిడి స్వామి అన్నారు. ఆదివారం ఆయన రాయపోలులో మాట్లాడారు. ఎమ్మెల్యే అడ్డుకుంటున్నాడని దుష్ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు వెంకట్‌గౌడ్, నాయకులు వెంకటేశ్‌గౌడ్, బీరయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్ నాయకుల హర్షం**

కొమురవెల్లి(సిద్దిపేట): జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ బీఫాం అందించడంతో ఆదివారం మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, కొమురవెల్లి ఉపసర్పంచ్ శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు తగదు**

దౌల్తాబాద్(దుబ్బాక): ఎమ్మెల్యే రఘునందన్‌రావు మీద లేని పోని ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదని దౌల్తాబాద్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్‌లో ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వకూడదని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులకు తెలియదా అని ఎద్దేవా చేశారు.

◆ **కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

వర్గల్(గజ్వేల్): గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని ఖరారు చేయడం పట్ల ఆదివారం వర్గల్‌లో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభుదాస్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని వడ్లూరు బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

◆ **బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి**

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ పాలనలోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చిన్నకోడూరులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, రైతుబంధు జిల్లా డైరెక్టర్ వెంకటేశం, సర్పంచ్ ఉమేష్‌చంద్ర, ఎంపీటీసీలు శారద, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.